# పెద్దల్లుడు

టి.వి. పద్మావతి

"ఎట్లాగూ అంత దూరం వెళ్తున్నారు కదా! అమ్మాయి ఇంటి దాకా వెళ్ళి రండి అల్లుడు గారితో కూడ విషయం చెప్పండి భర్త చేతికి సంచి యిస్తూ చెప్పింది- భారతమ్మ

"చూద్దాం" అన్నాడు శివరామయ్య

"నా మాట వినండి కోప తాపాలకు ఇది సమయం కాదు ఆడపిల్లను యిచ్చిన చోట మనమే సర్దుకపోవాలి తప్పుతుందా అదీగాక పెద్దల్లుడాయె

పెద్దల్లుడు నిరసనగా గొణుక్కున్నాడు శివరామయ్య

"మన తప్పు ఎందుకు వుండాలి ఈ ఒక్కసారి నా మాట వినండి ప్రాధేయపడింది భారతమ్మ

"అలాగేలే ఇంటి దగ్గర జాగ్రత్త"

'జాగ్రత్తగా వెళ్ళిరండి

* * * *

రైల్లో కిటికి ప్రక్కన కూచొని చేతిలో వున్న ఖాళీ సంచి వొంక చూసుకుని చిన్నగా నవ్వుకున్నాడు శివరామయ్య

జీవితంలో ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ వూహించలేదు ఇద్దరు ఆడపిల్లలంటే లక్ష్మి, సరస్వతులని మురిసిపోయాడు గాని- వాళ్ళే 'లక్ష్మి' కోసం తననిట్లా తిప్పలు పెడతారని వూహించలేదు

పెద్దమ్మాయి పెళ్ళి అంత కష్టమనిపించలేదు పల్లెటూర్లో బడి పంతులుగా ఉద్యోగం చేస్తుండ బట్టి, శివరామయ్య మంచితనం తెలిసిన వూరి పెద్దలు తలా ఒక చెయ్యి వెయ్యటం వలన సులభంగానే జరిగిపోయింది

రిటైర్మై పట్నంలో స్థిరపడి-చిన్నదాని పెళ్ళి చేయవలసి వచ్చేసరికి కష్టమేమిటో తెలియవచ్చింది నిజానికి పెద్ద అల్లుడు దగ్గర వుండి అన్ని పనులు చూసుకోవలసింది కాని ప్రాణం కంటె అభిమానానికి ఎక్కువ విలువ నిచ్చే శివరామయ్య 'ముహూర్తాలు' పెట్టుకుంటున్నట్టు కార్డు ముక్క కూడ వ్రాయలేదు

అందుకు కారణం – శివరామయ్యకు అల్లుడు మీద ఏర్పడిన కోపమే! ఎలాంటి అల్లుడు రావాలని ఆశించాడో, అందుకు విరుద్ధంగా జరిగిందని బాధపడిపోయాడు

పెద్ద అల్లుడు కోసం పడిన ఆరాటం శివరామయ్య కళ్ళ ముందు కదలాడింది అప్రయత్నంగా మనసు గతంలోకి పరుగులు తీసింది

* * * *

శివరామయ్యకు పెద్దమ్మాయి సుజాత అంటేనే రవంత ఎక్కువ ఇష్టం చిన్నమ్మాయి సుశీల కొంచెం అల్లరి సుజాత అట్లాకాదు పసితనం నుంచే ఎంతో లలితంగా వుండేది.

ఎప్పుడైనా కోపం వస్తే- చిన్నపిల్లను కసిరేవాడు గాని పెద్దమ్మాయి జోలికి వెళ్ళేవాడు కాదు "ఏం తల్లీ!" అని అప్యాయంగా పిలుచుకునేవాడు.

భారతమ్మ పైకి అగుపించేది కాదు గాని 'సుజాత' అంటేనే ఆమెకూ చాలా ఇష్టం ఆ ఇష్టతకు కారణం- ఆ అమ్మాయిలోని అమాయకత్వం, వినయం ఏ విషయంలోను తల్లిదండ్రుల మాటకు ఎదురు చెప్పి ఎరగదు సుజాత

అందుకే పువ్వుల్లో పెట్టి చూసుకున్నారు

'ఎట్లా పెంచుకున్నా, ఎలా చూసుకున్నా- ఓ 'అయ్య' చేతిలో పెట్టక తప్పుతుందా!

ఆస్తి, అంతస్తు లేకపోయినా- సహృదయుడైన కుర్రాడు పెద్దల్లుడుగా రావాలని శివరామయ్య ఇష్టం

కుందనపు బొమ్మలా వున్న సుజాతకు చాలా సంబంధాలు వచ్చాయి కాని శివరామయ్య ఆశించిన కుర్రాడు ఆయన దృష్టిలోకి రాలేదు

సుజాత పెళ్ళి విషయంలో ఎలాంటి సర్దుబాట్లకు పోవటం ఆయనకు ఇష్టం లేదు

అందుకే తొందరపడలేదు పెద్దల్లుడి అన్వేషణ మాత్రం కొనసాగిస్తూనే వున్నాడు. నమ్మకమైన మిత్రులకు చెప్పి వుంచాడు

ఒకరోజు – హైస్కూల్లో తెలుగు మాస్టారుగా పని చేస్తున్న మిత్రుడు రంగయ్య ఓ కుర్రాడ్ని వెంట బెట్టుకుని వచ్చాడు

కుర్రాడు పెద్ద రంగు కాదు కానీ, చక్కని చిరునవ్వుతో ఆకర్షణీయంగా వున్నాడు

"మన కుర్రాడే మిమ్మల్ని పరిచయం చేద్దామని తీసుకొచ్చాను అన్నాడు రంగయ్య మాష్టారు

విషయం కొంచెం అర్థమైంది- శివరామయ్యకు

పరిచయాలు పూర్తయ్యాక- కాసేపు బాతాఖానీలో పడ్డారు కుర్రాడు ప్రక్కనే వున్న పత్రికలో తలదూర్చాడు

అప్పుడు నిశితంగా పరీక్షించాడు శివరామయ్య

కుర్రాడు చక్కగానే వున్నట్లనిపించింది వెంటనే ఒక నిర్ణయానికి వచ్చే మనస్తత్వం కాదు కాబట్టి ఆలోచిస్తూ వుండిపోయేడు. ఎలాంటి సంబంధం వొచ్చినా "ఇంకా మంచి సంబంధం రావాలి నా తల్లికి' అనుకునే వాడు. అందుకే ఒక నిర్ణయానికి రాలేకపోయేడు

ఇంతలో కాఫీలొచ్చాయి.

మా పెద్దమ్మాయి సుజాత" అని పరిచయం చేశాడు శివరామయ్య వంట పని చేస్తూ అట్లాగే వచ్చినట్లుంది చాలా సహజంగా, మామూలుగా వుంది, చిరునవ్వుతో 'నమస్కారం' అంది రంగయ్య మాస్టారి వొంక చూస్తూ

"రెండో అమ్మాయి 'సుశీల' అని పరిచయం చేశాడు. చక్కగా ముస్తాబై వుంది సుశీల

మళ్ళీ రవంత సేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు

వాళ్ళు వెళ్ళే ముందు- 'కుర్రాడి పేరు ఏమిటన్నావ్" అడిగేడు శివరామయ్య

"శశిధర్" చెప్పేడు రంగయ్య- 'మళ్ళీ కనిపిస్తాను' అని చెప్పి కుర్రాడిని తీసుకుని వెళ్ళిపోయేడు రంగయ్య మాస్టారు

కొంచెం దూరం నడిచాక శశిధర్‌ను అడిగేడు రంగయ్య

"అమ్మాయి ఎలా వుంది."

శశిధర్ దృష్టిలో అలంకరించుకుని వున్న చిన్నమ్మాయి 'సుశీల' మెదులుతోంది మామూలుగా వున్న 'సుజాత'ను పరీక్షించి చూడలేదు కూడా సామాన్యంగా పెళ్ళి కాబోయే అమ్మాయినే ముస్తాబు చేస్తారు కదా!'అనుకున్నాడు.

చాలా బావుంది' అన్నాడు సుశీలను గుర్తు తెచ్చుకుంటూ

'అమ్మాయి చాలా మెతక సంసారానికి అనువైన పిల్ల ఆయన ఆశలన్ని పెద్దల్లుడి మీదే వున్నాయి అందుకే ఎందరు వచ్చినా ఆయన తొందరపడలేదు "

పెద్దల్లుడా?

"అవును సుజాతను చూడలేదూ! ఆ అమ్మాయి సంగతే నేను చెప్పేది'

'క్షమించండి నేను చిన్నమ్మాయి విషయం అనుకున్నాను సుజాతను నేను సరిగా గమనించలేదు" నొచ్చుకున్నట్లు మాట్లాడేడు శశిధర్

రంగయ్య మాస్టారుకు విషయం అర్థమైంది



"భలే! వాడివయ్యా! మరోసారి వెళ్ళి చూద్దాంలే!" ముందుగా నీకు వివరించి చెప్పకపోవటం, నాదే తప్పు

"అఖ్ఖర్లేదు. నేను పెద్దమ్మాయినే చేసుకుంటాను అభ్యంతరం ఏమీ లేదు."

'మరి చూడలేదన్నావ్ "

"ఆ అమ్మాయిని చూడవలసిన అవసరం లేదు. ఆ అమ్మాయిలో వుండే 'సింప్లిసిటి' నాకెంతో నచ్చింది అలాంటి అమ్మాయే నాకు కావాలి శివరామయ్య గారిని కనుక్కోండి. వాళ్ళ అభిప్రాయంతో ఉత్తరం వ్రాయండి అని వెళ్ళిపోయేడు శశిధర్.

రంగయ్య మాస్టారు ద్వారా జరిగిన విషయం తెలుసుకున్న శివరామయ్య సంబరపడిపోయేడు శశిధర్ ఆ మాట అనటం శివరామయ్యకు పరమానందం కలిగించింది. తను ఎన్నాళ్ళుగానో ఎదురు చూస్తున్న పెద్దల్లుడి లక్షణాలు శశిదర్‌లో కనిపించాయి.

వెంటనే తమ్ముడు నాగేంద్రానికి కబురు పెట్టేడు కుర్రాడి గురించి పూర్తి వివరాలు తెలుసుక రమ్మని పంపించాడు

నాగేంద్రం చాలా హుషారైన వ్యక్తి

నేరుగా వెళ్ళి శశిధర్‌తో మాట్లాడేడు శశిధర్ అతనికి అన్నివిదాల నచ్చాడు పెద్దగా ఆస్తి అంతస్తు లేకపోయినా 'ఉద్యోగం' వుంది. ఇంట్లో బాదర బంద్రీ లేదు తల్లి, తను వుంటున్నారు శశిధర్ వాళ్ళ అమ్మ కూడ పాత కాలం మనిషి

తర్వాత తనకు తెలిసిన వ్యక్తుల ద్వారా శశిధర్ చాలా మంచి కుర్రాడని, కవిత్వం కూడ రాస్తాడని, ఈ కాలపు కుర్రాడు కానే కాదని- తెలుసుకుని తృప్తిగా తిరిగి వచ్చాడు

అన్ని విషయాలు నాగేంద్రం పూసగ్రుచ్చినట్లు చెప్తుంటే ఆనందంతో శివరామయ్య కళ్ళు చెమ్మగిల్లినై

తను వూహించిన దాని కంటె 'ఉత్తముడు' లభిస్తే ఆనందం గాక మరేమిటి?

ఆ రాత్రి ఇంట్లో చిన్న సమావేశం ఏర్పాటు చేశాడు

పిల్లలిద్దరితోను చాలా కలిసిమెలసి వుంటాడు శివరామయ్య ఆ ఇంట్లో అందరూ మంచి స్నేహితుల్లాగా వుంటారు

–అంతా చెప్పి "నీ అభిప్రాయం చెప్పు తల్లీ అని సుజాతను ప్రేమగా అడిగాడు.

"మీ ఇష్టం నాన్నగారు' అంది సుజాత

'అక్కయ్యతో పోలిస్తే కొంచెం కలర్ తక్కువ అంది సుశీల

"మనసు తెల్లగా వుండాలి కాని మనిషి ఎలా వుంటే ఏమమ్మా అయినా కుర్రాడి కేం?" అన్నాడు శివరామయ్య

"నా అభిప్రాయం చెప్పాను అంది సుశీల

ఆ మాట పట్టించుకోకుండా సుజాత వంక ప్రశ్నార్థకంగా చూశాడు శివరామయ్య

"మీరు చెప్పిందే నిజం నాన్నగారూ! అన్నిటి కంటె మనసు ముఖ్యం అంది క్లుప్తంగా సుజాత.

అందరి అంగీకారంతో, సంతోషంగా సుజాత పెళ్ళి జరిగి పోయింది. శివరామయ్య మనసు పరమానంద భరితమైంది.

సుజాత కంటె ఎక్కువగా అల్లుణ్ని చూసుకున్నాడు. కాదంటే పెళ్ళిలో చిన్న అపశృతి పలికింది

కట్నం డబ్బు ముప్పైవేలు అమ్మాయి పేరుతో "ఫిక్స్‌డ్" చేయమని, తనకేమీ అభ్యంతరం లేదని పెళ్ళికి ముందు శశిధర్ చెప్పేడు. శశిధర్ మంచితనానికి అందరూ మురిసిపోయేరు

పెళ్ళి సమయంలో మాత్రం శశిధర్ వాళ్ళ అన్నయ్య సుతరామూ అంగీకరించలేదు. "కట్నం డబ్బుతో మీకు పనేమిటి? ఆ డబ్బు మీ అమ్మాయి పేరుతో వుండేది ఏమిటి? మా అబ్బాయి మీద నమ్మకం లేదా? అని నిలదీసి అడిగేసరికి అందరూ మౌనంగా వుండిపోయేరు

# "పెద్దల్లుడు"

అదీ నిజమే! కుర్రాడ్ని నమ్మి అమ్మాయినే అప్పగిస్తున్నప్పుడు డబ్బు దేముంది? ఆ విషయంలో శివరామయ్య ఏమీ బాధపడలేదు ముప్పైవేల రూపాయలకు చెక్కు రాసి శశిధర్ చేతికిచ్చాడు.

పెళ్ళి అయిన వారం రోజులకు అషాఢ మాసం వొచ్చింది. శశిధర్ వెళ్ళిపోయేడు. సుజాత ఇంటి దగ్గరే వుండిపోయింది.

వారం రోజుల తర్వాత శివరామయ్య బ్యాంక్‌కి వెళితే బ్యాంక్ మేనేజర్ పలకరించాడు. మాటల మధ్యలో

"మీ అల్లుడుగారు నిన్ననే వచ్చి చెక్ క్యాష్ చేసుకుని వెళ్ళారు" అన్నాడు.

శివరామయ్య ఆశ్చర్యపడిపోయాడు.

అల్లుడు ఇంత దూరం వచ్చి కనిపించకుండా వెళ్ళాడంటే నమ్మశక్యం కాలేదు. వెంటనే అల్లుడుకి వుత్తరం రాసేశాడు.

"అషాఢం కాదు ఇంటికి రాకూడదని రాలేదు. బ్యాంక్ నుంచి నేరుగా వూరికి వొచ్చేశాను" అని శశిధర్ తిరుగు జవాబు రాశాడు

తొలిసారిగా శివరామయ్య మనసు కలుక్కుమంది.

తను అడిగే వరకు వచ్చిన విషయమే తెలియజేయలేదు. ఈ విధంగా వచ్చి క్యాష్ తీసుకెళ్ళాను 'అని వ్రాసి వుంటే ఎంత బావుండేది? అని మనసులోనే మధనపడ్డాడు.

కాని బైటపడ తలుచుకోలేదు.

క్రొత్త దంపతుల్ని అషాఢ మాసం బారి నుండి రక్షించటానికి తిరుపతి, బెంగుళూరు వెళ్ళిరమ్మని డబ్బులు కూడ యిచ్చాడు. వెంకటేశ్వర స్వామికి కళ్యాణం చేయించమని మరికొంత డబ్బు ప్రత్యేకంగా యిచ్చాడు.

కూతురు, అల్లుడు వెళ్తుంటే ఆనందంగా చూస్తుండిపోయేడు.

తిరుపతి, బెంగుళూరుల్లో వున్న బంధువులకు ముందుగా వుత్తరాలు రాశాడు. తిరుపతి, బెంగుళూరు, మైసూరు, వూటి అన్ని తిరిగి అషాఢ మాసం చివరి దశలో తిరిగి వచ్చారు

సుజాత విశేషాలు చెప్తుంటే తృప్తిగా విన్నాడు శివరామయ్య.

"స్వామి దగ్గర కళ్యాణం ఎవరి పేరుతో చేయించారమ్మా" అడిగేడు

సుజాత మౌనంగా వుండిపోయింది

"కళ్యాణం చేయించలేదు నాన్నా"

"అదేమిటమ్మా! ఎందుకని?"

"వారు వొద్దన్నారు నాన్నా' అనవసరంగా 'డబ్బులు దండగ అన్నారు' శివరామయ్య బాధ పడ్డాడు.

"దైవ కార్యానికి డబ్బులు దండగ ఏమిటి? అని మనసులోనే అనుకున్నాడు

డబ్బులు విషయంలో అల్లుడు చాలా పిసినారి అని తీర్మానించుకున్నాడు. కాని పైకి ఏమీ అనలేదు ఆలోచిస్తూ మౌనంగా వుండిపోయేడు

నాలుగు రోజులు గడిచాక సుజాత ఓ రాత్రి పడక గదిలో శశిధర్‌ని అడిగింది

"నేనొక మాట అడుగుతాను మీరు బాధ పడరు కదా!'

"ఏమిటో అడుగు "

"మీరు బ్యాంక్ నుంచి పైకం తీసుకెళ్ళిన విషయం నాన్న గారికి ఎందుకు చెప్పలేదు?"

'ఎందుకు చెప్పాలి? నాకు ఇచ్చిన డబ్బులే కదా!

కనీసం ఇంత దూరం వచ్చినపుడు కనిపించైనా వెళ్ళాల్సింది. లేకుంటే జాబు ద్వారా తెలియజేసినా బావుండేది.'

సమాధానం చెప్పలేదు– శశిధర్

'కోపం వచ్చిందా?" అడిగింది సుజాత

"లేదు. చెప్పకపోవటం పొరపాటేనేమో!" అన్నాడు

'మరి ఆ డబ్బులు ఏం చేశారు?"

"చెప్పాలా?"

"అక్కర్లేదు వూరకే అడిగాను "

అంతే. సుజాత మరేమీ మాట్లాడలేదు.

శశిధర్ వూరెళ్ళిపోయేడు. వారానికి వస్తానన్న మనిషి రెండు వారాలైనా రాలేదు. వుత్తరం లేదు

విషయం తెలుసుకున్న శివరామయ్య కూతుర్ని మందలించాడు మరెప్పుడూ అలా అడగవద్దని చెప్పాడు

ఆ రోజే ఒక నిర్ణయానికి వొచ్చేశాడు డబ్బుల విషయంగా అల్లుడ్ని ఏమీ అడగకూడదు. ఆ విషయంలో మాత్రం అల్లుడు మహాగట్టి వాడు– అని తీర్మానించుకున్నాడు

ఆత్మాభిమానం నిండుగా వున్న శివరామయ్య, అల్లుడి ప్రవర్తనకు తగ్గట్టుగానే తనూ వుండాలని స్థిరంగా అనుకున్నాడు

వేన్నీళ్ళు ఎవరు పెట్టమన్నారు? నాకు చన్నీళ్ళు చాలు డబ్బులు దండగ "

"నా కోసంగా వేరే కూరలేమీ చెయ్యవద్దు పిండి వంటలు అసలే వద్దు అనవసర ఖర్చు'– శశిధర్ వున్న కొద్ది రోజులూ ఈ విధంగా ఏదో ఒక మాట అంటూ వుండటం, శివరామయ్య గమనించాడు

గతాన్ని తలచుకుని బాధ పడే మనిషి కాదు శివరామయ్య భవిష్యత్తు గురించి మాత్రమే ఆలోచించే వ్యక్తి

పెద్దల్లుడిని ఎంచుకోటంలో తను పొరపాటు పడ్డానని మనసులోనే బాధ పడ్డాడు శివరామయ్య

సుజాత కాపురానికి వెళ్ళింది

ఒకటి రెండు సార్లు వెళ్ళి చూసి వచ్చాడు బార్యాభర్తలిద్దరూ సంతోషంగానే వున్నట్లు గమనించాడు

కనీసం భార్యనైనా సరిగా చూసుకుంటే చాలు'– అనుకున్నాడు

"ఆయన చాలా మంచివారు నాన్నా! అలా అగుపిస్తారు కాని మీరంటే ఎంతో ప్రేమ" అని సుజాత చెప్తుంటే–

శివరామయ్య కూతుర్ని మనసులోనే అభినందించేవాడు.


"ఏ ఆడపిల్ల అయినా భర్త విషయంలో ఎట్లా మారిపోతుందో" తలచుకుని ఆశ్చర్యపోయేవాడు.

ఒకసారి– సుశీల పెళ్ళి విషయం మాట్లాడుతున్నాడు.

'మంచి సంబంధం చూడండి నాన్నగారూ" అంది సుజాత.

'చూస్తున్నాను తల్లీ! డబ్బుల విషయంలోనే భయంగా వుంది" అన్నాడు శివరామయ్య

అంతవరకు మౌనంగా వింటున్న . శశిధర్



## సాధనా శ్రీవాత్సవ్ అభిమానులు

నేషనల్ నెట్‌వర్క్ అనౌన్సర్ సాధనా శ్రీవాస్తవ్ అభిమానుల సంఖ్య పెరుగుతున్నట్టుంది. ఆమె పురుషాభిమానులు ఆమెలో అందాన్నీ, ఆకర్షణీయతను, బాగసును చూస్తున్నారట. ఆమె కంఠం, ఆమె వాడే భాషా కూడ ఆమెకు సహకరిస్తున్నాయి.

ఈలోగా మరో వార్త ప్రకారం, ఆమెకు సిద్ధార్థ శ్రీవాస్తవ్ అనే కజిన్ ఉన్నాడని తెలుస్తోంది. త్రిస్టార్ విడియో అధిపతి అయిన సిద్ధార్థ కూడ బ్రహ్మచారేనట. విడియో నిర్మాతగా, పంపిణీకర్తగా పని చేసే సిద్ధార్థ జనం దృష్టిలో పడడానికి ఎక్కువగా ఇష్టపడడంట.



వులిక్కిపడ్డట్టు లేచి ఆఫీసులో అర్జంటు పని వుందని వెళ్ళిపోయేడు

శివరామయ్య తలకొట్టేసినట్టు బాధ పడ్డాడు శశిధర్‌ను డబ్బులు అడగాలన్న కోర్కెగాని, అతడు ఇస్తాడన్న ఆశగాని శివరామయ్యకు ఏ మాత్రం లేదు

తను ఆ మాట మాట్లాడటం వల్లనే అల్లుడు వెళ్ళిపోయేడని భావించుకున్నాడు పెద్దల్లుడి సహాయం లేకుండానే సుశీల పెళ్ళి ఘనంగా చెయ్యాలని మనసులో దృఢంగా నిర్ణయించుకున్నాడు

సుజాత ఎంత వుండమని బ్రతిమాలినా, వినిపించుకోకుండా వెంటనే తిరుగు ప్రయాణం కట్టాడు.

ఇంటికి వచ్చి జరిగినదంతా భార్యతో చెప్పి బాధ పడ్డాడు శివరామయ్య ఆమె కూడ భర్త వైపే మాట్లాడి అతనికి మరింత ధైర్యాన్ని కలిగించింది

ఆ పంతం మీదనే- సుశీలకు ముహూర్తం పెట్టుకుంటున్న, విషయం కూడ పెద్దల్లుడికి తెలియజేయలేదు. అందర్ని పిలిచినట్టు పెళ్ళికి మాత్రం పిలుద్దామనుకున్నాడు

ముహూర్తం పెట్టుకున్న మాటే గాని, శివరామయ్య గుండె భయంతో వణకసాగింది కాని హైదరాబాద్‌లో వున్న స్నేహితుడు నమ్మకంగా చెప్పబట్టి ధైర్యంగా వున్నాడు హైదరాబాద్‌కు తిరిగి వుత్తరం వ్రాసి జవాబు కోసం ఎదురు చూస్తూ కూచోని, ఇహ లాభం లేదని తనే స్వయంగా బయల్దేరేడు

పెద్దల్లుడు వుండేది కూడ హైదరాబాదే కాబట్టి, ఆ విషయం కాస్త అల్లుడికి చెప్పి రమ్మని భారతమ్మ కోరింది సుజాతను చూడాలని, కనీసం సుజాత కోసమైనా వెళ్ళాలని అప్పుడు నిర్ణయించుకున్నాడు శివరామయ్య భార్య ముందు మాత్రం బైట పడలేదు

* * * *

అలసిన ముఖంతో, ఖాళీ సంచితో వాకిట్లో నిలబడి వున్న తండ్రిని చూచి ఆశ్చర్యపోయింది సుజాత

"నాన్నగారూ!" అంటూ ఒక్క పరుగున శివరామయ్య చెంతకు పరుగెత్తింది

నిస్తేజంగా కూతురుతో కలిసి ఇంట్లోకి నడిచేడు శివరామయ్య

ఎప్పుడు వచ్చారు? అమ్మ ఎలా వుంది? సుశీ బావుందా? ప్రశ్నల వర్షం కురిపించింది- సుజాత

శివరామయ్య రవంత సేపటికి మామూలు మనిషి అయ్యాడు

'ఉదయమే వచ్చాను తల్లీ! స్నేహితుడొకడు డబ్బులు ఇస్తానంటే వచ్చాను తీరా నేను వచ్చేసరికి వాడు ఫారిన్ వెళ్ళాడని తెలిసింది కనీసం మాట కూడ చెప్పకుండా పోయేడు ఆలోచిస్తూ అన్నాడు శివరామయ్య


"ఇప్పుడు డబ్బులతో ఏమి అవసరం నాన్నగారూ?

కూతురు ముఖం చూస్తూ అబద్ధం చెప్పలేకపోయేడు

సుశీల పెళ్ళి నిశ్చయమైంది అన్నాడు

సుజాత తండ్రి వైంక ఆశ్చర్యంగా చూసింది కనీసం మాట వరసకైనా చెప్పకుండానే సుశీల పెళ్ళి నిశ్చయించారంటే నమ్మలేక పోయింది

నిజమా! నాన్నగారూ'

'అవును తల్లీ

"మేము బ్రతికే వున్నాం కదా' ఒక్కమాటైనా చెప్పకూడదా' అంత కాని వాళ్ళమైపోయామా? ఏడ్చేసింది సుజాత

శివరామయ్య ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందని ముందుగా వూహించలేదు సుజాత కన్నీళ్ళు పెట్టుకుంటే సహించగలడా'

"లేదమ్మా' అనుకోకుండా జరిగిపోయింది జాబు వ్రాస్తే మీరు బాధపడతారని నేనే స్వయంగా వచ్చాను" అని సముదాయించాడు

"కుర్రాడు ఏం చేస్తుంటాడు నాన్నా!"

బ్యాంక్‌లో ఉద్యోగం ఈడు జోడు బావుంటుంది "

"మరి ఇంత త్వరగా ముహూర్తాలు పెట్టుకోవటం ఏమిటి?'

చెప్పాను కదమ్మా' తర్వాత ఆర్నెల్ల వరకు మంచి ముహూర్తాలు లేవట అందుకే అనుకోకుండా అంతా జరిగిపోయింది.

'కట్నం ఎంత అడిగారు నాన్నా" చెప్పాడు శివరామయ్య

"అంత డబ్బు మీ దగ్గర ఎక్కడ వుంది?"

'లేదు తల్లీ' ఆ పని మీదే వచ్చాను. వచ్చాక తెలిసింది లాభం లేదని అన్నిటికి భగవంతుడే వున్నాడు" నవ్వుతూ అన్నాడు శివరామయ్య

ఇంతలో శశిధర్ రావటంతో సంభాషణ ఆగిపోయింది

శివరామయ్య నవ్వుతూ పలకరించాడు

శశిధర్ కూడ ఆప్యాయంగా కుశల ప్రశ్నలు అడిగాడు అందరూ భోజనానికి కూచున్నారు

మామగారు వచ్చిన విషయం తెలుసుకున్నాడు శశిధర్. సుజాత భర్తతో– సుశీల పెళ్ళి విషయం అంతా చెప్పింది కాని, శివరామయ్య డబ్బు కోసం పడుతున్న తిప్పలు మాత్రం చెప్పకుండా దాటేసింది

కూతురు తెలివికి శివరామయ్య సంతోషించాడు

అల్లుడికి ఆ విషయం తెలియటం శివరామయ్యకు సుతరామూ ఇష్టం లేదు. తను కూడ చెప్పదలుచుకోలేదు.

భోజనాలు అయిన తర్వాత – తను వెళ్తానని పట్టుబట్టేడు శివరామయ్య

సుజాత, శశిధర్‌లు వొప్పుకోలేదు

రేపు వెళ్ళండని బ్రతిమాలారు

కాని శివరామయ్య ఆలోచన వేరు వూరెళ్ళి మళ్ళీ డబ్బు కోసం తీవ్రంగా ప్రయత్నించాలి రోజులు అట్టే గడిచిపోతాయి కదా' ముందుగా జాగ్రత్తపడకపోతే, తర్వాత బాధ పడి లాభం వుండదు.

'ఎన్నో పనులు వుండిపోయాయి ఈ విషయం మీకు చెప్పటానిగ్గాను మళ్ళీ వస్తాను కదా" అన్నాడు

'సరే నేను ఆఫీసు నుంచి త్వరగా వస్తాను మీరు రెడీగా వుండండి" అంటూ వెళ్ళిపోయేడు శశిధర్

శశిధర్ చెప్పిన టైంకి రాకపోయేసరికి– శివరామయ్య ప్రయాణానికి సిద్ధమయ్యాడు

కుమార్తెతో వస్తానని చెప్పి రైల్వే స్టేషన్‌కు వెళ్ళిపోయేడు

* * * *

హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో కూచోని దిగులుగా ఆలోచిస్తున్న శివరామయ్యకు ప్లాట్‌ఫారమ్ మీద పరుగెత్తుకుంథా వస్తున్న శశిధర్ కనిపించాడు

ప్రతి కంపార్టుమెంటు పరిశీలిస్తూ వస్తున్నాడు శశిధర్

శివరామయ్య దగ్గరకు వచ్చేసరికి గార్డు 'విజిల్' వేశాడు

శశిధర్ తన చేతిలోని ప్యాకెట్ మామయ్య చేతికిస్తూ– అందర్ని అడిగినట్లు చెప్పండి" అన్నాడు

చేతిలోని ప్యాకెట్ వంక చూస్తూ–

'ఇదేమిటి బాబూ!" అన్నాడు శివరామయ్య

శశిధర్ చిన్నగా నవ్వుతూ–

మీరు సుజాతతో మాట్లాడిన మాటలన్ని నేను విన్నాను మామగారూ ఆ రోజు మీరు కట్నంగా యిచ్చిన డబ్బులు బ్యాంక్‌లో వేసి వుంచాను వాటి అవసరం నాకు రాలేదు ఆ కట్నం డబ్బులే ఇవి సుశీల పెళ్ళి నిర్విఘ్నంగా జరిపించండి" అన్నాడు

ఇంతలో పెద్ద శబ్దం చేసుకుంటూ ట్రైన్ కదిలింది

ఆకాశమంత ఎత్తు ఎదిగిన పెద్దల్లుడ్ని చూస్తున్న శివరామయ్య కళ్ళు ఆనందంతో వర్షించినై ●

## ఈ వేమన పద్యాలు

## పాప సముద్రం

అల్పసుఖము గోరి యతివలపై యాస
స్వల్పమైన పెరిగి సాంద్రమగును
భ్రమల జిక్కినపుడె ప్రబలును పాపంబు
విశ్వదాభిరామ వినురవేమ

